రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్‌కు ఓటెందుకెయ్యాలె..

కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి శూన్యం

వేలేరు రోడ్ షోలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రోడ్ షోలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వేలేరు, మే 10 : రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం వేలేరు మండలంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వేలేరు రోడ్ షోలో మాట్లాడుతూ కడియం శ్రీహరిలా కాంట్రాక్టర్లను బెదిరించి కోట్ల విలువ చేసే ఇల్లు తాను కట్టుకోలేదని, కమీషన్‌లు తీసుకోలేదని, అభివృద్ధి పనులు చేసే దమ్ములేకనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. అసత్య ఆరోపణలు చేస్తున్న కడియం శ్రీహరికి ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్పాలని కోరారు. ఎత్తయిన ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు మాజీ సీఎం కేసీఆర్‌ను ఒప్పించి రూ.104కోట్లు మంజూరు చేయిస్తే స్థానిక ఎమ్మెల్యేగా అధికారులతో సమీక్ష నిర్వహించి పైపులైన్ పనులు చేయించే దమ్ము కడియంకు లేదని విమర్శించారు. వేలేరు మండలంలో కడియం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అభివృద్ధి, నీళ్ల కోసం, రోడ్ల కోసం బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, జడ్పీటీసీ చాడ సరితారెడ్డి, మండలాధ్యక్షుడు నర్సింహారావు, వైస్ ఎంపీపీ సంపత్, కో ఆప్షన్ సభ్యుడు జానీ, ఎంపీటీసీ జ్యోతి, మాజీ సర్పంచ్ మాధవ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సురేశ్, నాయకులు సంపత్, భూపతిరాజ్ పాల్గొన్నారు.

డబ్బులకు అమ్ముడుపోయిన దొంగ.. శ్రీహరి

మాజీ ఎమ్మెల్యే రాజయ్య.. ధర్మసాగర్ మండలంలో ఎన్నికల ప్రచారం

పెద్దపెండ్యాలలో మాట్లాడుతున్న రాజయ్య

ధర్మసాగర్, మే 10 : డబ్బులకు అమ్ముడుపోయిన దొంగ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఓటుతోనే బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం మల్లక్‌పల్లె, ధర్మపురం, కరుణాపురం, పెద్దపెండ్యాల, సోమదేవరపల్లె, దేవునూర్, ముప్పారం, నారాయణగిరి, జానకీపురం, క్యాతంపల్లి, తాటికాయల, నర్సింగరావుపల్లె, ఎలుకుర్తి, కేశవనగర్, సాయిపేట, రాపాకపల్లె, ధర్మసాగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వందల కోట్లు తీసుకుని పార్టీ మారిన కడియం శ్రీహరి, అతడి కుతురు కావ్యకు బుద్ధి చెప్పాలన్నారు. శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాలు పోయి మేలు గింజలు మిగిలాయని, ఆ గింజలే అసలైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్నారు. మండలాధ్యక్షుడు మునిగెల రాజు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, ఎంపీటీసీ లక్క సునీత, శోభ, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ అన్నమ్మ, గోనెల సమ్మక్క, మామిడి రవీందర్ యాదవ్, నాయకులు సుమన్, సోంపెల్లి కరుణాకర్, యాదగిరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ప్రభుదాస్, చాడ కుమార్, లాల్, రాజమణి, మోహన్, రవి, మల్లయ్య, రాజు, రమేశ్, మధుకర్, శేఖర్ పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు డప్పుచప్పుళ్లు, కోలాటం, నృత్యలతో ఘనస్వాగతం పలికారు.

బీఆర్ఎస్ నుంచి పలువురి సస్పెన్షన్

నల్లబెల్లి, మే 10 : గత అసెంబ్లీ ఎన్నికలతోపాటు ప్రస్తుతం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పలువురిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. మామిండ్లవీరయ్యపల్లెకు చెందిన ఆసం చంద్రమౌళి, కన్నారావుపేట ఎంపీటీసీ ఏడాకుల రవీందర్, కూస కొమురెల్లిని సస్పెండ్ చేసినట్లు గ్రామ అధ్యక్షుడు గోట్కుల బుచ్చిరెడ్డి తెలిపారు.

బీజేపీ నాయకులపై కేసు నమోదు

పరకాల, మే 10 : ఇద్దరు బీజేపీ నాయకులపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు సీఐ రవిరాజు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించింది. ఈ క్రమంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు జక్కుల తిరుపతి, రాజ్‌పుత్ సూర్య పటాకులు పేలుస్తూ వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగించారు. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

'మాదిగలను అణగదొక్కుతున్న కాంగ్రెస్'

కాశీబుగ్గ/హసన్‌పర్తి, మే 10: తెలంగాణలో జనాభా ప్రకారం అధికంగా ఉన్న మాదిగలకు పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్లు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా అణగదొక్కుతున్నదని, ఆ పార్టీ అభ్యర్థిని ప్రజలు చిత్తుగా ఓడించాలని బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ కోరారు. శుక్రవారం ఆయన పార్టీ నేతలతో కలిసి 3, 14వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే, కాశీబుగ్గలోని పలు ప్రాంతాలలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే, 2వ డివిజన్ వంగపహాడ్, 66 డివిజన్ హసన్‌పర్తిలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర:
Cell: 9394326111, 7981174745
NTW-314601

FARM LANDS 100 ACRES @ YADADRI JANAGAON 2500/- DTCP APPROVED FREE Fencing & Gate DREAM HOMES REALTY 9542415599 9989099500

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అబద్ధాల కాంగ్రెస్‌ను బొందపెట్టాలె

- ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీపై ఆగస్టు గడువు
- ఒక్క గ్యారెంటీ అమలు కాలేదు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వర్ధన్నపేట: మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

వర్ధన్నపేట/ఐనవోలు, మే 10: అబద్ధాలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు బొందపెట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ స్పీకర్ మధుసూదనాచారి, వరంగల్ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్‌తో కలిసి వర్ధన్నపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎర్రబెల్లి హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఐదు నెలలు గడుస్తున్నా ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. దీంతో ప్రజలు, రైతులు తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. మరోసారి మోసం చేసేలా ప్రస్తుత ఎన్నికలు పూర్తయిన తర్వాత ఆగస్టు 15కు రుణమాఫీ చేస్తామని సీఎం కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో సమృద్ధిగా సాగునీరు అందడంతో తొమ్మిదేళ్లపాటు రైతులు అన్ని రకాల పంటలను పండించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కరువు తాండవిస్తున్నదన్నారు. పార్టీకి ద్రోహం చేసిన నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో తాను వర్ధన్నపేట నుంచే బరిలో ఉంటానని, డీ లిమిటేషన్ అయితే వర్ధన్నపేటకు జనరల్ స్థానం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై కోపంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ నియోజకవర్గాన్ని ముక్కలు చేశారని విమర్శించారు. సమావేశంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జడ్పీ టీసీ మార్గం భిక్షపతి, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, చొప్పరి సోమయ్య, గొడిశాల శ్రీనివాస్, కొండేటి శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ఐనవోలు మండలకేంద్రంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని అభ్యర్థి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎర్రబెల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉడుతగూడేనికి చెందిన మిద్దెపాక యాదగిరి, చంద్రయ్య, రాజు, వెంకటయ్యతో పాటు మరో 20 మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, సొసైటీ వైస్‌చైర్మన్ చందర్ రావు, పంథిని ఎంపీటీసీ సోమేశ్వర్‌రావు, ఒంటిమామిడిపల్లి ఎంపీటీసీ కడ్డూరి రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు గుంషావలి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయపర్తి: మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రబెల్లి పర్యటించారు. ఈ సందర్భంగా కాట్రపల్లికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మండల శ్రీధర్ ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా, ఆయనను కలిసి పరామర్శించారు. అలాగే, కాట్రపల్లి, తిర్మలాయపల్లిలో ఇటీవల గంగారపు శ్రీనివాస్, దొంతరబోయిన నర్సమ్మ మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ అనిమిరెడ్డి, జడ్పీటీసీ కుమార్, బీఆర్ఎస్ నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, ఎండీ నయీం, పూస మధు ఉన్నారు.

కరెంట్ షాక్‌తో యువకుడి మృతి

నల్లబెల్లి, మే 10 : విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. రంగాపురానికి చెందిన గుర్రపు సునీల్‌కుమార్(30) ఇంట్లో కరెంట్ రావడం లేదని శుక్రవారం స్తంభం వద్ద సర్వీస్ వైర్‌ను సరి చేస్తున్నాడు. ఈ క్రమంలో వైరు అతడిపై పడింది. షాక్ గురైన అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు ములుగు జిల్లా దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అబార్షన్ చేశారని మహిళ ఆత్మహత్యాయత్నం

ఖిలావరంగల్, మే 10: తనకు తెలియకుండానే అబార్షన్ చేశారని మనస్తాపంతో ఓ మహిళ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. న్యూశాయంపేటకు చెందిన ఓ మహిళకు ఆమె ప్రమేయం లేకుండానే నర్సంపేటలోని ఓ ప్రైవేటు దవాఖానలో వైద్యులు అబార్షన్ చేశారు. దవాఖాన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె కలెక్టరేట్‌కు చేరుకుంది. ఇంటి నుంచి బయల్దేరినప్పుడే ఆమె గుర్తుతెలియని మాత్రలు మింగడంతో కలెక్టరేట్‌కు చేరుకున్న తర్వాత వాంతులు చేసుకుంది. సిబ్బంది వెంటనే ఆమెను ఎంజీఎం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ఖిలావరంగల్, మే 10 : లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా రిటర్నింగ్ అధికారి పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె అధికారులతో సమీక్షించారు. పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఏఆర్వో అశ్విని తానాజీ వాకడే, డీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, ప్రింట్ మీడియాలో ప్రకటనల జారీ కోసం ముందస్తుగా అనుమతి తీసుకోవాలని తెలిపారు. కాగా, హోం ఓటింగ్ ద్వారా 1,718 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ప్రావీణ్య తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 935 మంది వృద్ధులు, 786 మంది దివ్యాంగులు, 15 మంది అత్యవసర విధులు నిర్వర్తించే వారు ఓటు వేసినట్లు పేర్కొన్నారు.

పంటకు బోనస్.. కాంగ్రెస్ బోగస్

- ఎమ్మెల్యే దొంతికి విషయ పరిజ్ఞానం లేకపోవడం దురదృష్టకరం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం : సబ్ మార్కెట్ యార్డులో రైతు సమస్యలు తెలుసుకుంటున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం/నర్సంపేట రూరల్, మే 10 : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంటకు బోనస్ ఇస్తామన్న హామీ బోగస్‌గా మారిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మహబూబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ శుక్రవారం పెద్ద మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఎక్కడికెళ్లినా పంటకు బోనస్ ఏదని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నా ఎక్కడా బోనస్ ప్రస్తావన లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను తీసుకొచ్చిన జీవోల్లో ప్రాణం ఉందో లేదో కలెక్టర్‌ను అడిగి తెలుసుకోవాలని దొంతికి సూచించారు. ఎమ్మెల్యేకు విషయ పరిజ్ఞానం లేకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్, బోడ పూలు పాల్గొన్నారు. కాగా, నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో పెద్ది మాట్లాడారు. కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఎంపీపీ మోతె కళావతి, క్లస్టర్ బాధ్యులు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె జయపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంగోత్ సుధాకర్‌లాల్ పాల్గొన్నారు. అలాగే, సర్వాపురంలో 4వ వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు తల్లి ఆగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, రవి, రమేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలకు చెక్ పెట్టాలి

- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు ఓటు వేయొద్దు
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపు

ఖిలావరంగల్‌లో మాట్లాడుతున్న పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ఖిలావరంగల్, మే 10 : పదవుల కోసం కడియం శ్రీహరి, అరూరి రమేశ్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు వాటికి చెక్ పెట్టాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఖిలావరంగల్‌లోని చమన్‌లో శుక్రవారం గ్రేటర్ వరంగల్ 35, 36, 37, 38 డివిజన్లకు సంబంధించిన కార్నర్ మీటింగ్‌ను తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చమన్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం, అంబేద్కర్, తెల్లంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేశారు. అలాగే, బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోచంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను అన్ని విధాలా వాడుకొని, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో నిలిచిన కడియం కావ్య, అరూరి రమేశ్‌కు వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. మంత్రి కొండా సురేఖ మీ ఇంటికి రావాలంటే కారు గర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ గెలిపిస్తే మీరే ఆమె ఇంటికి వెళ్లి చేతులు కట్టుకొని నిలబడే పరిస్థితి వస్తుందన్నారు. ఉద్యమకారుడు డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను వరంగల్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని మాట్లాడుతూ కారు గర్తుకు ఓటు వేసి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 13న పోలింగ్ అయిపోయిన తర్వాత కాంగ్రెస్ నాయకులు ప్రజల వైపు కన్నెత్తి కూడా చూడరన్నారు. కార్యక్రమంలో 35, 37 డివిజన్ల కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, వేల్పుగొండ సువర్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మసూద్, డాక్టర్ హరి రమాదేవి, బోగి సరేశ్, రాజబోయిన యాకయ్య, వేల్పుగొండ యాకయ్య , నలిగంటి నవీన్, మేకల ఎల్లయ్య, దిండిగాల సోమేశ్వర్, ఎస్ ఉమేశ్, మంద శ్రీధర్‌రెడ్డి, మైదం నరేశ్, బొజ్జ రాజ్‌కుమార్, కొత్తపల్లి శ్రీకాంత్, ఎస్ విజయ్ పాల్గొన్నారు.

న్యూశాయంపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పరకాల : 13వ వార్డులో..

గీసుగొండ : కొమ్మాలలో..

పోచమ్మమైదాన్: 23వ డివిజన్ కొత్తవాడలో..

కాశీబుగ్గ: బాలాజీనగర్‌లో..

గిర్మాజీపేట: బొట్టుపెట్టి ప్రచారం చేస్తున్న మహిళ

బీఆర్ఎస్ ప్రచార జోరు

బీఆర్ఎస్ వరంగల్, మానుకోట ఎంపీ అభ్యర్థులు మారెపల్లి సుధీర్‌కుమార్, మాలోత్ కవిత గెలుపును కోరుతూ వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. – నమస్తేతెలంగాణ నెట్‌వర్క్

శాయంపేట : గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కలిమాబాద్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట: కట్రియాలలో

రాయపర్తి : మండలకేంద్రంలో..


హనుమకొండ చౌరస్తా : 8వ డివిజన్‌లో..

నర్సంపేటరూరల్ : మహేశ్వరంలో..

చెన్నారావుపేట : అమీనాబాద్‌లో..

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలి

వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

శాయంపేట, మే 10 : లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి కోరారు. శుక్రవారం మండలంలో వసంతపూర్, ప్రగతి సింగారం, పత్తిపాక గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విభజన హామీలను విస్మరించిన బీజేపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, శరత్, ఎంపీటీసీ స్వాతి, లక్ష్మి రెడ్డి, ప్రసాద్, రాజు రెడ్డి పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌ను గెలిపించండి

కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి

కరపత్రం అందజేస్తున్న మర్రి యాదవరెడ్డి

హనుమకొండ, మే 10 : హనుమకొండలోని పలు డివిజన్లలో శుక్రవారం కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి వీరేందర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత పాల్గొన్నారు.

జాంభవ సంఘం మద్దతు

మద్దతు తీర్మానాన్ని అందజేస్తున్న సభ్యులు

కాజీపేట, మే 10 : బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్‌కు జాంభవ సంక్షేమ సేవా సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేశ్ అన్నారు. పట్టణంలోని ఐదు డివిజన్లకు చెందిన సంఘం సభ్యులు ఈ మేరకు తీర్మానం చేసిన ప్రతులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్‌కు వేర్వేరుగా శుక్రవారం అందజేశారు. గబ్బెట శ్రీనివాస్, అఫ్జల్, సంఘం పట్టణాధ్యక్షుడు ఇమ్మడి రవి, సిరిపాక కుమారస్వామి, ఇమ్మడి బాబు, గాజుల విజయ్, మాచర్ల సుధాకర్, బర్రె వేణు రాజ్, దుప్పటి మధు, ప్రశాంత్, పిట్టల కల్యాణ్ పాల్గొన్నారు.

'మల్లికాంబ'లో ఆటల పోటీలు

మాట్లాడుతున్న కే మధురిమ

హనుమకొండ, మే 10 : బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో స్పెషల్ ఒలింపిక్స్ భారత్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు మిషన్ ఇన్‌క్లూషన్ భారత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, గవర్నర్ ఎలక్ట్ 320- ఎఫ్‌కే వెంకట్ రెడ్డి పాల్గొని క్రీడలు ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న 50 మంది పిల్లలకు ధ్రువీకరణ పత్ర